95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 02 సంచిక 118

బుధవారం జూన్ 18 2025 పేజీలు:8 వెల 2రూ.

7013085919

CONSTRUCTION & BUILDERS
Housing Loans | Mortgage Refinancing | Expert Loan Guidance
Fast Approval | Trusted Advice | Personalized Support
#6-1-136/1, baramcompound,
padmadarao nagar, secunderabad

# యోగా దినోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొనాలి

- ప్రతి పంచాయతీ వీలైనంత ఎక్కువ మందిని భాగస్వామ్యం చేయాలి
- యోగా మన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం
- యోగా వల్ల ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవచ్చు
- ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పిలుపు.. దేశ ప్రజలకు లేఖ విడుదల



ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ప్రజలందరూ మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలందరూ యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను విడుదల చేసి ఈ సంవత్సరం జూన్ 21న మనం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నామని తెలిపారు. ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. గత దశాబ్ద కాలంగా దేశ ప్రజలు ఈ గొప్ప కార్యక్రమానికి అందిస్తున్న ఆదరణ ఒక ప్రత్యేకమన్నారు. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ ఏడాది జూన్ 21న విశాఖపట్నం కేంద్రంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం" అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నామన్నారు.



# గో సంరక్షణకు ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడదు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:
రాష్ట్రంలో సమగ్ర గోసంరక్షణ విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీనికోసం వివిధ రాష్ట్రాల్లో విధానాలను అధ్యయనం చేసేందుకు ముగ్గురు అధికారులతో కమిటీ నియమించారు. పశుసంవర్ధకశాఖ ప్రత్యేక సీఎస్ సవ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావుతో కూడిన కమిటీని గోసంరక్షణపై లోతుగా అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో ఉన్నతాధికారులతో



సమీక్ష నిర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోసంరక్షణే లక్ష్యంగా పాలసీ తయారు చేయాలని సీఎం అన్నారు.తగిన స్థలం లేకపోవడం వంటి సమస్యలతో గోవులు తరచూ మృత్యువాత పడుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడతలో రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సూచించారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు విశ్వవిద్యాలయం సమీపంలో విశాలమైన గోశాలలు నిర్మించాలని సీఎం తెలిపారు. భక్తులు సమర్పించే కోడెల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వేములవాడ సమీపంలో కనీసం వంద ఎకరాల్లో గోశాల ఉండాలని సీఎం తెలిపారు. గో సంరక్షణ కోసం ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సీఎంకు అందజేశారు. సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి



- ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు
- ఇది ప్రాజస్వామ్య సూత్రాలకు విరుద్ధం
- మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి
- ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు

హైదరాబాద్,జూన్ 17 :
ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు.

2లో..

# బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన ప్రకటన



హైదరాబాద్:
గత కొంతకాలంగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించిన ఆ పార్టీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.. తాజాగా సంచలన ప్రకటనతో మరొకసారి వార్తల్లోకి వచ్చారు. ఇక ఐక్యంగా కలిసి పని చేద్దామంటూ రాజాసింగ్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం(జూన్ 17) రాజాసింగ్ ఓ స్టేట్‌మెంట్ రిలీజ్ చేశారు.'పార్టీలో ఐక్యత, పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తున్నాను. కానీ నన్ను టార్గెట్ చేసి అడ్డంకులు సృష్టించాలని చూసినా నిస్వార్థంగా పార్టీ కోసమే పని చేశా. ఒక పార్టీ కార్యకర్తనైన నన్ను ఇబ్బంది పెడితే ఏం లాభం?. కిషన్‌రెడ్డి వ్యక్తిగత సమయం ఇస్తే వచ్చి కలుస్తాను. సమస్యలు, పార్టీలో మా స్పష్టతను వివరిస్తాను. సమయం నిర్ణయించి చెబితే వచ్చి కలిసేందుకు సిద్ధంగా ఉన్నా. విభజించడానికి కాదు.. ఐక్యత కోసం ఇక్కడ ఉన్నా. వ్యక్తిగత విభేధాలను విడిచిపెట్టి ఐక్యంగా పని చేద్దాం' అని రాజాసింగ్ తన ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

# మూడెకరాల రైతులకు తొలుత రైతుభరోసా

**- 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల**



ఖమ్మం,జూన్ 17:
తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.



2 లో

# త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు: మంత్రి సీతక్క

హైదరాబాద్:
తెలంగాణ వ్యాప్తంగా త్వరలో ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి హామీ కింద రూ. 1,800కోట్ల పనులు మంజూరు చేశామని, ఈ సారి అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తన శాఖలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ఇతర పెండింగ్ అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

# బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

- వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఈ వ్యవహారంలో కెటిఆర్ సిగ్గుతో తలదించుకోవాలి
- జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మహేశ్ కుమార్



హైదరాబాద్,జూన్ 17:
ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబెట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు.

మిగతాద్ది 2 లో

# సంపాదకీయం

## యుద్ధం కాదు... చర్చలే దిక్కు!



ఏ యుద్ధంలోనైనా కనబడే దూకుడే అయిదోరోజుకల్లా ఇజ్రాయెల్%–%ఇరాన్ ఘర్షణలో కనబడుతోంది. ఎవరికెవరూ తీసిపోకుండా క్షిపణులు, బాంబులు యథేచ్ఛగా ప్రయోగిస్తున్నారు. జనావా సాలను గురిచూస్తున్నారు. ప్రత్యర్థుల్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నట్టు ప్రకటించుకుంటున్నారు. ఇజ్రా యెల్ విమానాల బాంబుదాడుల్లో 406 మంది ఇరాన్ పౌరులు మరణించగా, 654 మంది గాయపడ్డారని వాషింగ్టన్‌లోని మానవహక్కుల కార్యకర్తలు ప్రకటించారు. అటు రాజధాని టెల్ అవీవ్‌తో పాటు పలు నగరాలపై ఇరాన్ సాగించిన క్షిపణి దాడులకు ఇజ్రాయెల్‌లో 14 మంది మర ణించగా, 390 మంది గాయపడ్డారని అక్కడి సైన్యం తెలియజేసింది. తొలుత అణుకేంద్రాలపై దాడులు చేశామన్న ఇజ్రాయెల్ రెండోరోజు నుంచి నగరాలూ, పట్టణాలూ లక్ష్యంగా చేసుకుని బాంబులు ప్రయోగిస్తోంది. తయారీరంగ పరిశ్రమలనూ, ఎలక్ట్రానిక్ పరిశ్రమలనూ, పోలీస్ స్టేషన్లనూ, మౌలిక సదుపాయాలనూ ధ్వంసం చేస్తోంది. ఒక్క తెహ్రాన్‌లోనే శని ఆదివారాల్లో 250 లక్ష్యాలను దెబ్బతీశామని చెబుతోంది. దక్షిణ ఇరాన్‌లోని ప్రపంచంలోనే అతి పెద్ద సహజవాయు క్షేత్రాన్ని, తెహ్రాన్ వెలుపల ఒక చమురు డిపోను ఇజ్రాయెల్ సైన్యాలు పేల్చివేశాయి. అణ్వస్త్రాల తయారీకి ఇరాన్ చేరువలో ఉన్నదని, అందుకే దాడులకు దిగామని ఇజ్రాయెల్ ఇస్తున్న సంజాయిషీ బూటకం. వాస్తవాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. అది శుద్ధిచేసిన యురే నియం నిల్వలు ఉంచుకున్నా, బాంబు తయారీకి దరిదాపుల్లో లేదని సాక్షాత్తూ అమెరికా ఇంటెలి జెన్స్ చీఫ్ తులసీ గబ్బార్డ్ కొన్ని వారాల క్రితం తెలిపారు. అణు ఒప్పందం గురించి అమెరికా%–% ఇరాన్‌ల మధ్య చర్చలు సాగుతుండగానే హఠాత్తుగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణు ఆరోపణ ఎందుకు చేసినట్టు? ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను అడ్డు తప్పించటానికి ఆ దేశంలో రసాయన ఆయుధాలున్నాయని కపట నాటకమాడిన అమెరికా అడుగుజాడల్లో ఇజ్రాయెల్ నడుస్తోంది. ఆ సాకుతో సద్దాంను తప్పించి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ప్రతిష్ఠిద్దామని అప్పట్లో అమెరికా, నాటో దేశాలు భావించాయి. కానీ జరిగిందంతా వేరు. రసాయన ఆయుధాల జాడలేదు సరిగదా... ఉగ్రవాదం మరింతగా విజృంభించింది. ఇప్పటికీ ఇరాక్ కుదుట పడలేదు. అఫ్ఘాన్, లిబియా, యెమెన్, సిరియాలు సైతం అదే దుఃస్థితిలో ఉన్నాయి. ప్రధాని నెతన్యాహూ రెండు లక్ష్యాలతో ఇరాన్‌పై విరుచుకుపడ్డారు. మతాచార్యుడు ఖమేనీ కనుసన్నల్లోని పాలకవ్యవస్థను పడగొట్టి అక్కడ తమకు అనుకూలమైన ప్రభుత్వం ప్రతిష్ఠించటం అందులో ఒకటైతే, రెండోది స్వదేశంలో తాను కోల్పోయిన పరువు తిరిగి పొందటం. అమెరికా, ఇజ్రాయెల్‌లు కలిసినా ఇరాన్‌లో తమకు అనుకూలమైన వారిని ప్రతిష్ఠించటం అసాధ్యం. ఆ రోజులు పోయాయి. 1970వ దశకం వరకూ ఇరాన్‌ను పాలించిన షా రెజాపెహ్లవీ వంటి అమెరికా కీలుబొమ్మ ఆ దేశంలో కొత్తగా పుట్టుకొచ్చే అవకాశం లేదు. ఇరాన్ ప్రతిఘటిస్తున్న తీరు చూస్తే నెతన్యాహూ రెండో లక్ష్యం కూడా నెరవేరే అవకాశం కనబడటం లేదు. పాలస్తీనాలో దిక్కూ మొక్కూలేని నిస్సహాయ పౌరులపై అమెరికా సరఫరా చేసిన మారణా యుధాలతో విరుచుకుపడటం వేరు. ఇప్పుడు ఇరాన్ జోలికి పోవటం వేరు. ఇరాన్ పౌరులకు తమ ప్రభుత్వంపై ఎంతైనా వ్యతిరేకత ఉండొచ్చుగానీ, కొన్ని దశాబ్దాలుగా వారంతా నిత్యం యుద్ధ రంగంలోనే ఉన్నారు. ఇప్పుడంటే సౌదీతో ఒక మేరకు స్నేహసంబంధాలు ఏర్పడ్డాయిగానీ ఆ దేశం కూడా ఇరాన్‌పై కత్తికట్టినదే. గతంలో ఇరాక్‌తో వైరం ఏర్పడినప్పుడు వరసగా పదేళ్లపాటు యుద్ధం సాగించిన దేశం ఇరాన్. ఎంతగా అమెరికా మద్దతున్నా ఈ మాదిరి సుదీర్ఘ యుద్ధాన్ని ఇజ్రాయెల్ ఆర్థికవ్యవస్థ తట్టుకోవటం అసాధ్యం. ఆ మాటకొస్తే అమెరికా ఆర్థిక వ్యవస్థే అంతటి మహాయుద్ధాన్ని భరించే స్థితిలో లేదు. 'ఉగ్రవాదంపై యుద్ధం' పేరిట పలు దేశాల్లో నాటో కూటమితో కలిసి సాగించిన యుద్ధాల పర్యవసానంగా ఇప్పటికే అమెరికా నిండా మునిగింది. దాని ప్రస్తుత రుణం 36 లక్షల కోట్ల డాలర్లు. ఆర్థికవ్యవస్థకొచ్చే ఆదాయంలో సింహ భాగం దానిపై వడ్డీలకే ఖర్చవుతోంది. ఇజ్రాయెల్‌కు వత్తాసుగా ఇరాన్‌తో వైరం పెట్టుకుంటే ఆ సుదీర్ఘ పోరు మరో పదిలక్షల కోట్ల డాలర్లను ఆవిరిచేస్తుంది. తాను అధికారంలోకొస్తే 'అనవసర యుద్ధాల' నుంచి అమెరికాను తప్పిస్తానని, ఒక్క సైనికుడు కూడా విదేశీగడ్డపై ఉండే అవసరం రాదని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ఊదరగొట్టారు. అందుకే 'ఇజ్రాయెల్ జోలికెళ్తే ఖబడ్దార్' అంటూ ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించటాన్ని స్వపక్షంలో అత్యధికులు వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికీ మించిపోయింది లేదు. అణు చర్చలకు సిద్ధమంటోంది ఇరాన్. కాకపోతే ఇజ్రాయెల్ వద్ద పుష్కలంగా అణ్వాయుధాలుండగా... పౌర అవసరాలకు సైతం యురేనియం వాడకాన్ని అను మతించబోమనటం తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే అంటున్నది. నిజానికి ఒబామా హయాంలో అమెరికా ఆ వెసులుబాటు ఇవ్వటం వల్లనే 2015లో అణు ఒప్పందం సాకారమైంది. క్రితంసారి ఏలుబడిలో ట్రంప్ ఆ ఒప్పందాన్ని కాలరాశారు. ఇజ్రాయెల్ సృష్టించిన ఈ ఊబి నుంచి బయటపడాలంటే ఇప్పటికీ ట్రంప్‌కు ఆ ఒప్పందమే దిక్కు. ఈ నాలుగు రోజుల్లో డాలర్ విలువ పదిశాతం తరిగిపోయింది. ఇరాన్‌తో చర్చించి సమస్య పరిష్కారానికి సాయపడతామని జర్మనీ విదేశాంగమంత్రి యోహాన్ వాదెఫుల్ ముందుకొచ్చారు. అందుకు సిద్ధపడటమే అమెరికా ముందున్న ఏకైక మార్గం. కాదంటే ఇవాళ పశ్చిమాసియా కావొచ్చుగానీ... రేపు ప్రపంచమే పెను సంక్షోభంలో పడుతుంది. అప్పుడు ఆర్థిక పతనం నుంచి అమెరికాను ఎవరూ కాపాడలేరు.

# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ. 11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ. 13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు.

భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ. 8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.

# ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

మొదటిపేజీ తరువాయి

ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా .. నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్ నారాయణ మూర్తి ఫైర్ అయ్యారు పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. హైదరాబాద్ ధర్నా చౌక్ లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యమని అన్నారు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ . ఇది యుద్ధ సమయం కాదు.. చర్చలతోనే పరిష్కరించుకోవాలని మాస్కో సైప్రస్ లో అన్న మోదీ మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. మావోయిస్టులైన భారత పౌరులను చంపుతున్న మోదీ,అమిత్ షా... వీళ్లేం హిందువులని ప్రశ్నించారు. ఇదేనా రామ రాజ్యం అంటే? ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపేసి శాంతి చర్చలు జరపాలని అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు ప్రొఫెసర్ హరగోపాల్. శాంతి చర్చలే అభివృద్ధికి మార్గం అవుతుందన్నారు. హై సందర్భంగా మాట్లాడిన ఆయన చర్చలతో మావోయిస్టుల సమస్యకు పరిష్కారమని అన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే ఆపడం లేదని విమర్శించారు. చర్చలతోనే మావోయిస్టు సమస్య పరిష్కారమని హరగోపాల్ అన్నారు..

# బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

మొదటిపేజీ తరువాయి

ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరులమని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు: మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది మండలానికి రెండు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1440 పంచాయతీ కార్యాలయాలు, మరో 1400 అంగన్వాడీ భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. నెలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ఎంపీడీవోల బదిలీలు, వాహనాల అలవెన్స్‌లకు సంబంధించిన ఫైళ్లకు రెండ్రోజుల్లో క్లియరెన్స్ వస్తుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విధానాన్ని అధ్యయనం చేసేందుకు అధికారుల్ని పంపించనున్నట్లు తెలిపారు. భవనాల నిర్మాణాల కోసం 15 రోజుల్లో టెండర్లు వేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, డైరెక్టర్ సృజన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కులగణనపై గళమెత్తిన రాహుల్

## బిసి మంత్రిత్వ శాఖ కోరినా ఇవ్వని మోడీ: విహెచ్

కుల గణనపై ఎవరు మాట్లాడనప్పుడే రాహుల్ గాంధీ మాట్లాడారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు పేర్కొన్నారు. ఎవరు ఎంతో, వారికి అంత అని చెప్పారు.. ఇప్పటి వరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని మూడుసార్లు కలిసి బీసీలకి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఇవ్వమని కోరినా ఇవ్వలేదు.. జన గణనతో మాకు వచ్చే లాభం లేదు అని తేల్చి చెప్పారు. కుల గణన చేస్తే మాకు మంచిది.. రాహుల్ గాంధీ అగ్రకులంలో పుట్టినా బీసీలకు న్యాయం చేయాలని మాట్లాడారు.. మోడీ బీసీ అయినా, కుల గణన చేయడానికి ఆలోచిస్తున్నాడు అని ఎద్దేవా చేశారు. జన గణనతోనే కుల గణన చేయాలి అని వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. ఇక, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖతో పాటు కుల గణన చేయాలని వీహెచ్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎంపీలు నోరు విప్పాలి.. లేదంటే, ఎంపీల ఇంటి ముందు ధర్నా చేస్తాను అని హెచ్చరించారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే బీసీలకు న్యాయం చేసింది.. అలాగే, కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టి బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటాను అందజేయాలని అన్నారు.

# నీకెంత...? నాకెంత..?

- సమాచారం ఇచ్చిన నో రెస్పాండ్
- మమ్మల్ని ఆపేది లేదంటూ రెచ్చిపోతున్న మట్టి డాన్
- సామాన్యుడికి మాత్రం నో పర్మిషన్
- దళారులకు ఐతే ఫుల్ పర్మిషన్

పాత్రికేయులపై దురుసు ప్రవర్తన

- ఏమి చేయలేవు అంటూ ఛాలెంజ్ లు



**అశ్వరావుపేట జూన్ 17 (95న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం నారవారిగూడెం గ్రామంలో మట్టి మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోతుంది, మమ్మల్ని ఏమి చేయలేరంటూ చాలెంజ్ లు విసురుతుంది, మట్టి దళారులకు సైతం రెవిన్యూ శాఖ, పోలీసు శాఖ పూర్తి మద్దతు తెలుపుతున్న తరుణం స్పష్టంగా అర్థమవుతున్న వైనం నారవారిగూడెంలో వెలుగులోకి వస్తుంది, ఏమి జరుగుతుంది అన్ని ప్రశ్నించిన పాత్రికేయుల పైన విరుచుకుపడుతున్న తరుణం చర్చనీయాంశంగా మారింది,
రెవిన్యూ అధికారులు సైతం ముడుపులు అందాయే అన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి, సమాచారం ఇచ్చిన స్పందించకపోవడంతో వేరే పనుల్లో నిమగ్నమై ఉన్నామని నిర్లక్ష్యపు సమాధానాన్ని ఇస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు తీరు స్థానికుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది, కనీస బాధ్యతతో స్పందించని పోలీసు శాఖకు సైతం ఎంతెంత ముడుపులు పుట్టాయో అన్న చర్చలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి, ఏమి జరిగినా అధికారులు స్పందించరు అన్న లక్ష్యంతో మట్టి మాఫియా దళారులు ఇదే చనువుగా తీసుకొని ఒక్కొక్క ట్రాక్టర్ ట్రిప్పును సుమారు వెయ్యి రూపాయలు చొప్పున అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్న తరుణం అశ్వరావుపేట మండలంలో సామాన్య పరిస్థితి అయిపోయింది, సామాన్యుడు ఇల్లు కట్టాలనుకుంటే రెవిన్యూ అధికారులు సామాన్యుడికి ఇవ్వని అనుమతులు మట్టితో వ్యాపారం చేసే వ్యాపారులకు ఎందుకు ఎలా అనుమతులు ఇస్తున్నారు అంటూ మండిపోటుకు గురవుతున్నారు మునుముందు సామాన్యుడు ఇల్లు కట్టాలంటే అనుమతుల తోటి సతమతం చేస్తున్న రెవెన్యూ అధికారులు వేధిస్తున్న తీరు సామాన్యుల గుండెల్లో గుబులు రేగుతుంది స్థానికంగా ఉన్న పోలీస్ శాఖ గాని రెవిన్యూ శాఖలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కానీ మట్టి మాఫియా పై మౌనం వహిస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని స్థానికులు గుసగుసలాడుతున్నారు, అధికారుల సైతం ముడుపులు ముడితేనే స్పందన లేకుండా ఉన్నారని పలువురు చెవులు కోరుక్కుంటూన్నారు, దళారులు మాత్రం ఆగేదే లేదు ఆపేదే లేదన్న తరుణంలో రెచ్చిపోతుంటే, వారు నడిపే వాహనాల వేగం సైతం ప్రజల గుండెల్లో గుబులు పుడుతుంది, రహదారి గుండా ప్రయాణించే సహా ప్రయాణికులు సైతం వారి వాహనాల వేగానికి వారి ఓవర్ లోడ్ కు బెంబేలెత్తిపోతున్నారు, ఇదంతా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులపై మండల వాసులు ఆగ్రహానికి గురవుతున్నారు, కొందరైతే అనుమతులు ఒకటి ఉంటే మరో కార్యకలాపాలు చేసుకుంటూ సామాన్యుల నుంచి డబ్బులు గుంజటం లక్ష్యంగా పెట్టుకొని నిత్యం మట్టి దందాలో మునిగితేలుతున్న మహానులు ఎందరో,
పర్మిషన్ ఇచ్చారంటూ విచ్చలవిడిగా రహదారులను వెంట ప్రయాణించే ప్రయాణికులను పాదాచారులను భయభ్రాంతులను గురి చేయటం ఎంతవరకు సమంజసం కాదని స్థానిక మండల ప్రజలు తీవ్ర అగ్రహానికి గురవుతున్నారు, అనుమతుల మాటేమో గాని వారి వేగానికి మా ప్రాణాలు పోయేలా ఉన్నాయంటూ పాదాచార్యులు వాపోతున్నారు, ఎలాంటి ప్రమాదాలు జరగకముందే నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేసే వారిపై, అక్రమ మట్టి దందా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# శివాలయం వద్ద మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**కుల్కచర్ల (95 న్యూస్) జూన్ 17**
కుల్కచర్ల మండలం ఘనపురం శివాలయం గుడి వద్ద మొక్కలు నాటిన కార్యక్రమంలో సెంట్రల్ టెలికాం అడ్వైజర్ మెంబర్ గణపురం వెంకటయ్యా, వికారాబాద్ జిల్లా దిశా కమిటీ అడ్వైజర్ మెంబర్ డాక్టర్ జానకిరామ్ చౌహన్ ,బిజెపి నాయకులు రామచంద్రయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ నజర్...

# ఇకపై అలాంటి బిల్డింగ్‌లు సీజ్




హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ కొరడా ఝుళిపించనుంది. అనుమతి లేకుండా, ప్లాన్‌ను మార్చి.. నిబంధనలు ఉల్లంఘించి కట్టిన భవనాలను సీజ్ చేయాలని కమిషనర్ కర్ణన్ ఆదేశించారు. హైకోర్టు ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం ఈ చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే ఇలాంటి భవనాల్లో నివాసం ఉన్నవారికి మూడు రోజుల గడువు ఇచ్చి, ఆ తర్వాత సీజ్ చేస్తామని అధికారులు తెలిపారు. తప్పుడు సమాచారం ఇచ్చినా, ప్లాన్ ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి సారించనుంది. దీని ప్రకారం.. ఇకపై ఎవరైనా అనుమతి తీసుకున్న ప్లాన్‌ని ఉల్లంఘించినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక ప్రొటోకాల్ కూడా తీసుకువచ్చింది. ఈమేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ సర్క్యులర్ జారీ చేశారు. ఇలాంటి భవనాలు, నిర్మాణాలను సీజ్ చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్.. అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నిబంధనలు ఉల్లంఘిస్తూ జరుగుతున్న అక్రమ నిర్మాణాల సంఖ్య విపరీతంగా పెరుగుతుందీ. తాజాగా దీనిపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇలాంటి నిర్మాణాల విషయంలో మీరేం చేస్తున్నారంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా ఇకపై గ్రేటర్ పరిధిలో.. అక్రమ నిర్మాణాలు, అనుమతి తీసుకున్న దాని కంటే.. అదనంగా నిర్మించిన అంతస్తులను సీజ్ చేయాల్సిందిగా కమిషనర్ కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు. ఆయా నిర్మాణాలను సీజ్ చేయడమేకాక.. షోకాజ్ నోటీసులు కూడా జారీ చేయాలని తెలిపారు. ఇందుకుగాను జీహెచ్ఎంసీ చట్టం 1955, సెక్షన్ 461-ఏ, టీజీ-బీపాస్ నిబంధనల ప్రకారం సంక్రమించిన అధికారాలతో.. అలాంటి భవనాలు సీజ్ చేసే అవకాశముందని కమిషన్ కర్ణన్.. తాజాగా జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొన్నారు. అయితే ఇలాంటి అక్రమ నిర్మాణాలు, అనుమతులు ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాల్లో ఇప్పటికే ఎవరైనా నివాసం ఉంటే.. మూడు రోజుల్లోగా ఖాళీ చేయాలని ముందుగా వారికి నోటీసులు జారీ చేయాలని తెలిపారు. ఆ తర్వాత వాటిని సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇక భవనానికి ఉన్న అన్ని ప్రవేశ, బయటకు వెళ్లే దారులు, లిఫ్ట్, మెట్లు, ర్యాంపులను ఎరుపు రంగు రిబ్బన్‌తో మూసి వేయాలని తెలిపారు. టీజీ-బీపాస్ యాక్ట్, కోర్టు ఆదేశాల ప్రకారం.. అధికారులు రెండు సందర్భాల్లో భవనాలను సీజ్ చేసే అధికారం కలిగి ఉంటారు. ఒకటి.. భవన నిర్మాణ అనుమతి కోసం.. అధికారులకు తప్పుడు సమాచారం అందించి.. వారిని తప్పుదోవ పట్టిస్తే అలాంటి నిర్మాణాన్నిసీజ్ చేయవచ్చు. రెండు.. ఆమోదించిన ప్లాన్‌కు భిన్నంగా.. నిర్మాణం చేపట్టినప్పుడు కూడా సీజ్ చేయవచ్చని తెలుస్తోంది. డిసెంబర్ 2024న సుప్రీం కోర్టు, తెలంగాణ హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను కూడా ఈ ప్రక్రియలో పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అంతేకాక షోకాజ్ నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా నిర్మాణం కొనసాగిస్తే.. అలాంటి నిర్మాణాలను వెంటనే సీజ్ చేయవచ్చని చెబుతుంది.

# శ్రీ భవాని మాత దేవాలయంలో..

**మంగళవారం ప్రత్యేక పూజలు చేసిన BRS యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్**

**హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు**





**(95 న్యూస్)జూన్/17/**
షాద్ నగర్ టౌన్: జానంపేట శ్రీ భవాని మాత దేవాలయంలో బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం ప్రారంభోత్సవ అనంతరం మొదటి మంగళవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. శ్రీ భవాని మాత అమ్మవారిని.
శక్తి స్వరూపిణిగా, లక్ష్మీదేవిగా ఆరాధించడం మన హిందూ సంప్రదాయమని, గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల ప్రజలు అమ్మవారికి పూజలు చేయడం ఆనవాయితీ అని అభిప్రాయపడ్డారు. మనశ్శాంతి కోసం మన ఇష్ట దైవాన్ని నిత్యం పూజించాలని ఈ సందర్భంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు బచ్చలి నరసింహా, సుజీవన్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చెట్ల నరసింహా, నంద కిషోర్, నందిగామ శ్రీనివాస్, చెట్ల జంగయ్య, నరసింహా, భువనేశ్వర్ రెడ్డి, గుండు అశోక్, కొండ మల్లేష్, మంగ శ్రీశైలం, చెర్క శివ, పిట్టల మల్లేష్, రాజు తదితరులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వల్ల ఎం ఓర్గబెట్టారు



- ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విచారణ చేసి శిక్షించాలని డిమాండ్
- విచారణ చేయని పక్షం లో కాంగ్రెస్, బిఆర్ఎస్ లోపాయికరి ఒప్పందం చేసుకున్నారనే అనుకోవాల్సి ఉంటుంది
- పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**(95 న్యూస్)జూన్/17/6**
రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కుంబకోణం షాద్ నగర్ కు చెందిన బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కి తాకింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చాలా మంది ముఖ్య నాయకుల ఫోన్ లు ట్యాపింగ్ అయిన విషయం అందరికి తెలిసిన విషయమే. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లో బీజేపీ ముఖ్య నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ కూడా ట్యాపింగ్ కు గురైంది. ఈ సందర్భంగా షాద్ నగర్ బీజేపీ కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం లో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లో ముఖ్యమైన 6 హక్కులలో వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు ఒకటని దానిని హరించడం ఎవ్వరికి హక్కు లేదని తెలిపారు. గత ప్రభుత్వం నా ఫోన్ ట్యాపింగ్ చేసిందని నాతో పాటు నేను మాట్లాడిన 50 వేల మంది వ్యక్తిగత గొప్యత ను హరించిందని అన్నారు. ఇది చాలా అన్యాయం అని దీని వల్ల సాధించింది ఏందీ. ప్రజలు మిమ్మల్నే ఇంట్లో కూర్చోబెట్టే టట్టు చేసింది. నాతో పాటు చాలా మంది ముఖ్య నాయకుల ఫోన్ లు కూడా చేశారాని సొంత పార్టీ వారి ఫోన్ లు కూడా ట్యాపింగ్ చేశారాని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై విచారణ చేపట్టి ఇందుకు కారణమైన వారిని శిక్చించాలని కోరారు. ఆలా చేయని పక్షం లో కాంగ్రెస్, బిఆర్ఎస్ లోపాయికరి ఒప్పందం చేసుకొని ఇదంతా చేసినట్టు అర్థం చేసుకోవాల్సి వస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ఇంతటితో వదిలిపెట్టేది లేదని హైకోర్టు లో రీట్ వేస్తానని తెలిపారు. ఈ మీడియా సమావేశం లో బీజేపీ నాయకులు మోహన్ సింగ్, లస్కర్ నాయక్, మహేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, బాల్ రెడ్డి, అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టు అదనపు పనులకు ప్రభుత్వం అనుమతి

మచిలీపట్నం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కృష్ణా జిల్లా మచిలీపట్నం వద్ద గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. గ్రీన్ ఫీల్డ్ పోర్టు ప్రమాణాలకు అనుగుణంగా అదనపు పనుల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈపీసీ కమిటీ సిఫార్సు చేసిన విధంగా రూ.213.66 కోట్ల అదనపు పనులను నిర్వహించడానికి ఏపీ మారిటైమ్ బోర్డుకు అనుమతించింది. ఈమేరకు మౌలిక సదుపాయాలు పెట్టుబడి శాఖ కార్యదర్శి వై.యువరాజ్ ఆదేశాలు జారీ చేశారు.
గ్రీన్ ఫీల్డ్ పోర్టులో భాగంగా పలు నిర్మాణాలు చేపట్టాలని మారిటైమ్ బోర్డు సీఈవో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటిపై ఐఐటీ మద్రాస్ ద్వారా పరిశీలన జరిపిన ప్రభుత్వం వారి సిఫార్సుల మేరకు అదనపు పనులు చేపట్టేందుకు అనుమతిస్తూ ఆదేశాలిచ్చింది. పోర్టులో ఎరువుల స్టాక్ యార్డ్, బొగ్గు స్టాక్ యార్డ్, గ్రానైట్ స్టాక్ యార్డ్, ఎడిబుల్ ఆయిల్, ఇతర వస్తువులు, కంటైనర్ స్టాక్ యార్డ్, ట్రాన్సిట్ షెడ్, రైలు, రోడ్డు నెట్‌వర్క్‌లలో అదనపు పనులు చేపట్టేందుకు వీలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని మారిటైమ్ బోర్డు సీఈవోకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

నిబంధనలు విరుద్ధంగా యూనిఫామ్ స్టేషనరీ పుస్తకాలు విక్రయాలు నిర్వహిస్తే దాడులు చేస్తాం ఫీజులు నియంత్రణపై విద్యాశాఖ నిఘ కరవు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక దేవరకొండ పల్లా పార్వత్ రెడ్డి భవన్ లో మంగళవారం నాడు ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి సమావేశానికి హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకుండానే అడ్మిషన్ చేస్తూ లక్షల రూపాయలను దండుకుంటున్నాయని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి ఆ పాఠశాలలో పై చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యను సంతలో సరుకుగా మార్చేశాయని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు



మార్కెట్ కేంద్రాలుగా తలపిస్తు.మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఆయా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్స్ కు సపరేట్ యూనిఫామ్ సపరేట్ ఫీజులు వసూలు దందా కీ పురికలుపుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఫీజులు నియంత్రించడంలో వైఫల్యం చెందిందన్నారు పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమావస్తులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలి విద్య హక్కు చట్టం ప్రకారం విద్యకు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు 25% ఫీజి రాయితీ ఇవ్వాలని జర్నలిస్ట్ పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు IIT JEE టెక్నో ఇంటర్నేషనల్ స్కూల్ పేర్లతో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, లకు వేలకు వేలు అంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఫీజుల మోతమోగిస్తున్నాయన్నా ఇది ఏ కోశానా అమలు జరగడం లేదన్నారు జీవో నెంబర్ 42, 2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయరాదని ఆట స్థలం తప్పనిసరిగా మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగలో తొక్కి తముష్టానుసారంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించాలని తల్లిదండ్రుల ఆశను ఆశరాగా మలుచుకున్న. కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులు దోపిడీకి పురి కలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించి ఫీజులు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, సహాయ కార్యదర్శి ఎనమల సాయి, నాయకులు దాసరి మధు, దాసరి శివ, ఎస్ వినయ్, భాను, రాజు, మహేష్, అరవింద్, ఆకాష్, తదితరులు వున్నారు.

# దాతల సహకారం తో ఎంపీపీఎస్ దెందుకూరు హెచ్ డబ్ల్యు విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన జిల్లా కోఆర్డినేటర్ చుంచు రామకృష్ణ

మధిర మండలం దెందుకూరు ఎంపీపీఎస్ హెచ్ డబ్ల్యు నందు 15వేలరూపాయ లతో పాఠశాలలోని వారు 70 మంది విద్యార్థులకు రాత పుస్తకాలను జిల్లా కోఆర్డినేటర్ చుంచురామకృష్ణ వారి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. గ్రామ పెద్దలు పొలిమేర జీవన్ లైన్మెన్ 5000-, యద్దనపూడి జ్యోతి 2000- మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం 8000 మొత్తం 15000 ఆర్థిక సహకారం తో పాఠశాలలోని విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేయడానికి ముందుకు రావడం





హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై ప్రభాకర్ , దెందుకూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పగిడిపల్లి శాంతమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. డి శ్యామలరావు గ్రామ కార్యదర్శి బండి నాగేంద్ర బాబు అంగన్వాడీ టీచర్స్. పగిడిపల్లి సావిత్రి అంగన్వాడి ఆయా పి జ్యోతి స్కావెంజర్ ప్రమిల పాఠశాల శ్రేయోభిలాషులు పగిడిపల్లి సంజీవయ్య మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

# తెలంగాణలో పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలి

చిన్న శంకరంపేట మండల బిఆర్ఎస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి అత్తిల్లి నాగరాజు తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడం సరైన పద్ధతి కాదని ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయహస్తం మేనిఫెస్టో భోగస్ అని ప్రస్తుతం ఉన్న స్టూడెంట్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను మెట్రో డీలక్స్ పాసులను ఈ విద్యా సంవత్సరం



ప్రారంభానికి ముందు పెంచడం పేద విద్యార్థుల పట్ల శాపంగా మారిందని అన్నారు అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా చదువుకునే విద్యార్థులకు వెంటనే స్కూటీలు ఇవ్వాలని అలాగే విద్యా భరోసా కార్డు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెంచిన బస్సు పాసుల రేట్లను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో బస్ డిపోల ఎదుట ధర్నాలు చేస్తామని విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు.

# గ్రానైట్ పరిశ్రమాలలో కార్మిక చట్టాలు తక్షణమే అమలు చేయాలి.

- ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు..

గ్రానైట్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల జీవితాలు వెట్టిచాకిరి కంటే అధ్వానంగా మారిపోతున్నాయని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బొంకూరి రాజు అన్నారు ఎల్కతుర్తి ప్రాంతంలో సుమారుగా 60 కి పైగా గ్రానైట్ పరిశ్రమలు ఉన్నప్పటికీ అందులో పని చేస్తున్న కార్మికులు పొట్టకూటి కోసం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన నిరుపేద శ్రామికులు నేరుగా ఫ్యాక్టరీ యజమాన్యాలు లేబర్ రిక్రూట్మెంట్ చేయకుండా గుత్తేదారుల ఆధీనంలో కార్మికులు పనిచేసేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి దీనివలన ఫ్యాక్టరీ యజమాన్యాలు కార్మిక చట్టాలను అమలు చేయడం లేదు ఇతర రాష్ట్రాల



నుండి పొట్టకూటి కోసం వచ్చిన నిరుపేద శ్రామికులచే వెట్టి చాకిరి చేపిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు పని సమయాలలో కార్మికుల ఆరోగ్య రక్షణ కొరకై సేఫ్టీ కిట్స్ సమకూర్చలేకపోతున్నారు కనీసం పరిశుభ్రమైన త్రాగునీరు యజమాన్యాలు అందించడం లేదని అన్నారు నిత్యం దుమ్ము ధూళి రాళ్ల మధ్య ప్రమాదకరమైన పరిస్థితులలో పనిచేసే కార్మికులకు ఒక హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడం గ్రానైట్ పరిశ్రమ యాజమాన్యాల వివక్షపూరితమైన దోపిడీకి అణిచివేతకు నిదర్శనం అన్నారు నిరంతరం పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్రపోతుంది సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రానైట్ పరిశ్రమలలో పనిచేస్తున్న నిరుపేద శ్రామికులకు కార్మిక చట్టాలు వర్తింపజేసేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలు పాటించని ఫ్యాక్టరీ యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు

# చెల్పూర్ గ్రామంలో రెవిన్యూ సదస్సు-387 భూ భారతి ( ఆర్ ఓ ఆర్ ) దరఖాస్తుల స్వీకరణ

హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలో మంగళవారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ భారతి (ఆర్ ఓ ఆర్)కు సంబంధించి గ్రామస్థుల నుండి మొత్తం 387 అప్లికేషన్లు స్వీకరించారు.ఈ సందర్భంగా హుజూరాబాద్ తహశీల్దార్ కనకయ్య పాల్గొని, రైతులు మరియు గ్రామ ప్రజల సమస్యలు, భూముల రికార్డులపై నేరుగా స్పందించారు. రికార్డుల పరిశీలన, పరిష్కార చర్యలు వేగవంతంగా కొనసాగనున్నట్లు తెలిపారు.ప్రజలకు మరింత సౌకర్యంగా సేవలందించేందుకు రెవిన్యూ శాఖ తరపున ఇలాంటి సదస్సులను గ్రామాల్లో నిర్వహించడం



జరుగుతుందని తహశీల్దార్ వెల్లడించారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జనసేన పార్టీ డిమాండ్.



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్టూరు నగేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు..అనంతరం నగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదల పార్టీ అని అంటున్నారు. కానీ ఇక్కడే మాత్రం చూస్తే అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రావట్లేదని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇండ్లు భూములు ఉన్నవారికి డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇల్లుమంజూరు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కానీ మాలాంటి నిరుపేదలకు వస్తలేవు అని అంటున్నారు. మా జనసేన పార్టీ తరపున మేము నిరుపేదలకు అండగా ఉంటాము.స్థానిక ఎమ్మెల్యే ఈ ఇందిరమ్మ ఇళ్ల సమస్యలను పరిష్కరించి అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలని దీనిపై కమిటీ వేసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలని మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాపురం గ్రామంలో వెలగని విద్యుత్ దీపాలు



అమ్మాపురం గ్రామంలో 1వ వార్డ్ లో గత నెల నుంచి విద్యుత్ విధి దీపాలు వెలగడం లేదు వీధి దీపాలు వెలుగక పోవడంతో వానకాలం కావడంతో రాత్రి సమయంలో పాములు, తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు భయపడుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి విది దీపాలు వెలిగేలా గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు ..

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



వెంకటాపురం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు పత్రాలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. వారి సొంత ఇంటి కల నెరవేరుతున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక విద్యా దినోత్సవ ర్యాలీ



గంగారం మండలం.ప్రో.జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా గంగారంలో గల మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బాలిక విద్యా దినోత్సవ భారీ ర్యాలీ తీశారు పాఠశాల నుండి గంగారం సెంటర్ వరకు .ఎమ్పీపిస్ పాఠశాలలే.ప్రగతికి సోపానాలు .నేటి బాలలే .రేపటి పౌరులు.బాలికల విద్యా.మనందరి బాధ్యతా.అంటూ నినాదాలు ఇస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గంగారం ఎంపిడిఓ అప్పారావు. ఎమ్ ఈవో ఎ.రమాదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత దేవి.ఉపాధ్యాయులు సిహెచ్.శ్రీనివాస్.విద్యార్థిని.విద్యార్థులు.గ్రామస్తులు.ఎఎపిసి సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధ్య సమస్య రాకుండా చూడాలి:జెడ్పి సీఈవో



చిన్న శంకరంపేట ఎంపీడీవో కార్యాలయాన్ని జెడ్పి సీఈఓ ఎల్లయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయం రికార్డును పరిశీలించారు. గ్రామాలలో సమస్య రాకుండా చూడాలని కోరారు. అలాగే పారిశుధ్య సమస్య రాకుండా చూడాలని సూచించారు. ఎంపీడీవో దామోదర్ కి పలు సూచనలు చేశారు.

## ఆంధ్ర జ్యోతి విలేకరి పాండు ను పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజ్యోతి విలేఖరి రాయగిరి పాండు చెల్లె స్వర్ణలత ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు.మంగళవారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.వారితో పాటు యాదగిరిగుట్ట టీజేయు మండల అధ్యక్షులు రాజు,సీనియర్ జర్నలిస్టు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో బోర్ కోసం కృషిచేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి





బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఇటీవలే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించి సూపరిండెంట్ ద్వారా ఆసుపత్రిలో నీటి కొరతను తెలుసుకొని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కృషితో ఎంపీ నిధులతో బోర్ సాంక్షన్ చేయించడం జరిగినది. ఆస్పత్రి సూపరిండెంట్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, శశిధర్ ,వాసు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మంచినీటి బోరుబావిని ప్రారంభించిన బిజెపి నాయకులు..

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సొంత నిధులతో మంజూరు.
- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్.



ఎల్కతుర్తి మండలంలోని గ్రామపంచాయతీ సమీపంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద మంచినీటి కోసం కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ భారతీయ జనతా పార్టీ సూచన మేరకు తన సొంత నిధుల నుండి బోరిబావిని వేయడం జరిగింది ఈ మంచినీటి బోరుబావి ద్వారా గ్రామపంచాయతీ హనుమాన్ దేవాలయ సమీపంలోనీ ప్రజల అందరి దాహార్తి తీరుతుందని తెలియజేశారు మంచినీటి బోరుబావిని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేశారు అనంతరం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి మంచినీటి బోరుబావిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు అక్కన్నపేట మండలం అధ్యక్షులు మహేందర్ రెడ్డి హుస్నాబాద్ రూరల్ మండల అధ్యక్షులు సంపత్ నాయక్, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, శ్రీ వర్ధన్,నాంపల్లి అశోక్, మాజీ సర్పంచులు బూర్గుల రామారావు, శ్యామల సురేష్ రెడ్డి, కుడితాడి రాజు, అల్లికుమార్ ఠాకూర్, శ్యామ్ సింగ్,ఎడ్ల రగుత్తం రెడ్డి,చదరం రాకేష్,కొమ్మిడి లచ్చిరెడ్డి, అంబిరి శ్రీనివాస్, కనుకుంట్ల రమణాచారి, ముప్పు రామేష్, నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు వరం



ఘట్కేసర్ మున్సిపల్ కి చెందిన జెట్టోజి నాగ భూషణం కి చికిత్స నిమిత్తం రూ.60,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మేడ్చల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులు కేశవపట్నం ఆంజనేయులు,నాయకులు శివరాత్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ రైడ్లో రెడ్ అండ్ గా పట్టుబడ్డ కాప్రా సర్కిల్ చర్లపల్లి ఏఈ స్వరూప

- ఆనంద్ కుమార్ (మేడ్చల్ జిల్లా ఎసిబి డిఎస్పి)
- రామ్ రెడ్డి (కాంట్రాక్టర్ బాధితుడు)



కాప్రా జిహెచ్ఎంసి సర్కిల్ చర్లపల్లి ఏఈ గా పనిచేస్తున్న స్వరూప కాప్రా సర్కిల్ ఆఫీస్ లో ఏసీబీ కి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన చర్లపల్లి ఏ ఈ స్వరూప....సీసీ రోడ్డు పనులకు సంబంధించి కాంట్రాక్టర్ రామిరెడ్డిని 1,50,000 డిమాండ్ చేయగా సర్కిల్ ఆఫీసులోనే స్వరూపకు అందజేయగా మేడ్చల్ జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ సదర్ కాంట్రాక్టర్ సిసి రోడ్ల పనులు పూర్తి చేసిన బిల్లులు రావడానికి ఏఈ స్వరూప లక్ష యాభై వేలు డిమాండ్ చేయగా కాంట్రాక్టర్ లక్ష ఇరవై వేలు ఇవ్వడానికే అంగీకరించాడు.ఏఈ స్వరూప వేధింపులు భరించలేక బాధితుడు కాంట్రాక్టర్ రామ్ రెడ్డి ఏసీబీ వారిని సంప్రదించాడు.లక్ష ఇరవై వేలు కాప్రా సర్కిల్ ఆఫీసులో ఏఈకి ఇవ్వగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని ఏసిబి డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పారు.ఇంకా ఈ లక్ష ఇరవై వేల రూపాయలలో ఏ ఏ అధికారుల భాగస్వామ్యం ఉన్నవారిని వదలబోమన్నారు.గవర్నమెంట్ ఆఫీసులో అధికారులు లంచాలను డిమాండ్ చేస్తే మా ఏసీబీ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి సంప్రదించాలని చెప్పారు.

# లీస్టులో పేర్లు వచ్చిన వాటిని ఎందుకు మారుస్తున్నారు..?

- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయాలు తగవు
- ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్




ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ 7 ప్రకారం అర్హత ఉన్న నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యతగా గుర్తించి ఇవ్వాలని,ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో రాజకీయాలు తగవని,ఇప్పటికైనా ఇండ్లు కావలసిన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక సుందరయ్య భవన్,భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వము లాగా కాకుండా సంక్షేమ పథకాలను అర్హత కలిగిన వారందరికీ అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఒక్కొక్క గ్రామంలో నిజమైన లబ్ధిదారులను పదుల సంఖ్యలో తొలగిస్తున్నారని నర్సింహ ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను మరో మారు గ్రామ సభలు పెట్టి అందరి సమక్షంలో ఎంపిక చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ కాంగ్రెస్ గ్రామ కమిటీలుగా మారాయని అన్నారు.ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చూడాలని గ్రామాల అభివృద్ధిల విషయంలో,సంక్షేమ పథకాల విషయంలో లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో ప్రజలందరినీ,అన్ని రాజకీయ పార్టీలను సంప్రదించి అందరి సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తేనే నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికైనా అర్హత కలిగిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇవ్వకపోతే మండల వ్యాప్తంగా,జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో పేదలను సమీకరించి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ,కొండమడుగు నాగమణి,మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య,పాండాల మైసయ్య,కొండపురం యాదగిరి,మధ్యపురం బాల నరసింహ,కళ్లెం లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులో పేర్లు ఉన్న అందని రేషన్ బియ్యం

కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో రేషన్ కార్డులు మంజూరు చేశామని చెప్పిన అందులో పేర్లు చేర్చబడిన వారికి బియ్యం అందడం లేదంటూ లబ్ధిదారులు వాపోతున్నారు రేషన్ కార్డులో పేర్లు నమోదు అయిన బియ్యం రాకపోవడంతో వారు ప్రభుత్వంలో తీవ్ర ఆందోళన గా ఉన్నారు రేషన్ కార్డులో పేర్లు ఉన్న బియ్యం ఎందుకు రావట్లేదు అని డీలర్లను అడిగితే ఏమో మాకు తెలియదు పేర్లు ఉన్నాయి కానీ లబ్ధిదారులు ఇంతకుముందు ఉన్న వారికే బియ్యం మంజూరు అయినాయి కొత్తగా పేర్లు నమోదు అయినవారికి బియ్యం మంజూరు కాలేదు అంటూ రేషన్ డీలర్లు చెబుతున్నారు. అది ఎంతవరకు నిజమో అబద్దమో తెలియని అయోమయంలో రేషన్ తీసుకునే ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా స్పందించి రేషన్ కార్డులో ఉన్నవారికి బియ్యం అందేలా అధికారులు చూడాలని రేషన్ లబ్ధిదారులు కోరుకుంటున్నారు.

# మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సహకారం తో విద్యార్థిని విద్యార్థులు కు నోట్ బుక్స్ పెన్స్ స్టేషనరీ బహుకరణ





ఈరోజు తోర్లపాడు ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సహకారం తో పాఠశాల ఎకోపాధ్యాయులు నిమ్మగడ్డ గోపీచంద్ తోర్లపాడు తొండల గోపవరం సాయిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల వెంకటరెడ్డి షేక్ కన్నాం సాహెబ్ చేబ్రోలు కృష్ణ వాసిరెడ్డి రవికుమార్ ల చేతుల మీదుగా విద్యార్థులకు అవసరమైన నోట్బుక్స్ ,పెన్నులు పెన్సిల్లు కం బాక్స్ లను అందించడం జరిగినది ఈ సందర్భంగా ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అటువంటి సంకల్పంతో మధుర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామీణ ప్రాంతంలో పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు అందుకు తగ్గట్టుగానే తల్లిదండ్రులు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నటువంటి విధానాన్ని చూసి ప్రభుత్వ పాఠశాలలోనే తమ యొక్క బిడ్డలను చదివించుకోవాలని ఆలోచనతో ఉన్న తరుణంలో విద్యార్థులను ఉత్తేజపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల ప్రవీణ్ బొబ్బిళ్ళ రాంబాబు ఐలపోగ నాగేశ్వరరావు చేబ్రోలు రాంబాబు చెబ్రోలు వెంకీ కాశీబోయిన సీతయ్య బాబు మామిళ్ల నరేష్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సాంబయ్య షేక్ ఉద్దండు కాశి బోయిన నాని శేషు కుమార్ వేల్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్లో పార్కుల అభివృద్ధి ధ్యేయం

- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



చర్లపల్లి డివిజన్లో ఉన్న ఆఫీసర్స్ కాలనీ,విద్య మారుతీ కాలనీ,లక్ష్మీనగర్ కాలనీ మరియు వీఆర్ నగర్ కాలనీల్లో పార్కుల అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి పరిశీలన నిర్వహించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు,కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి కాలనీ లోని పార్కులు అభివృధి చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలి అని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యు బి డి సర్కిల్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్,డివిజన్ ఇంచార్జి నరేష్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కల్యాణలక్ష్మి,షాదీముబారక్

- టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు.మంగళవారం రోజున శామీర్ పేట్ లోని ఎస్ఎన్అర్ పుష్ప కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి ఘట్కేసర్,ఉమ్మడి మేడ్చల్,ఉమ్మడి శామీర్ పేట్ మండలాల పరిధిలో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ,షాది ముబారక్ 8 కోట్ల 5 లక్షల చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి లబ్ధి దారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే మళ్లీ ఇందిరమ్మ రాజ్యం ఆరంభమైందని,గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు కొనసాగుతూనే,సంక్షేమ ఫలాలు ప్రతి నిరుపేదకు అందుతున్నాయని,కాంగ్రెస్ పార్టీకి దాచుకోవడం దోచుకోవడం తెలియదని,పేద వాళ్లకు న్యాయం చేయడమే తమ కర్తవ్యమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఇది రైతన్నల రాజ్యం అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) మెంబర్,భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ జిల్లా గ్రంధాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం ఏ,బి బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ మేయర్లు,ఛైర్మెన్,డిప్యూటీ మేయర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థుల నిరసన స్టైఫండ్ చెల్లించాలని డిమాండ్



కరీంనగర్ మెడికల్ కాలేజీ విద్యార్థులు మంగళవారం స్టైఫండ్ చెల్లించాలన్న డిమాండ్తో నిరసనకు దిగారు. కాలేజీ ప్రాంగణంలో జమవిన వారు, మేనేజ్మెంట్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న తమకు ప్రభుత్వం నుండి మంజూరైన స్టైఫండ్ను కాలేజీ మేనేజ్మెంట్ ఇప్పటివరకు విడుదల చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో రోగులకు సేవలందిస్తున్నప్పటికీ తమ సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆరోపించారు. తక్షణమే సమస్య పరిష్కరించి, పెండింగ్లో ఉన్న స్టైఫండ్ను విడుదల చేయాలని మేనేజ్మెంట్ను డిమాండ్ చేస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. అధికారుల జోక్యం ద్వారా సమస్య త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# చర్లపల్లి డివిజన్ కు నిధులు మంజూరు చేస్తానని హామీ

- జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్



ఎల్ బి నగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ మంగళవారం మర్యాద పూర్వకంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి చర్లపల్లి డివిజన్ లో పర్యటించినప్పుడు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అలాగే వర్షాకాలాన్నీ దృష్టిలో ఉంచుకొని వివిధ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలోనే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# జగన్ పల్లి గ్రామంలో ఎల్లమ్మ బోనాలు.







జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం చిన్న మెట్పల్లిలో ఎల్లమ్మ బోనాల కార్యక్రమంలో. జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ , గౌడ సంఘం సభ్యులు ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తుపాకుల ప్రకాష్ గౌడ్, రాజేశం గౌడ్, పోతవేని శేఖర్ గౌడ్, చిన్న మెట్ పెల్లి గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరి సత్యం గౌడ్, మోత్కూరి సురేష్, ఆకుల రాజు, కే డి సి సి చైర్మన్ బండి భూమయ్య , పడాల మారుతి గౌడ్, మరి పెల్లి ప్రతాప్, మరి పెల్లి విజయ్ గౌడ్, గడ్డం ఎస్ గౌడ్, గడ్డం నరేష్ గౌడ్, బండి ఆనందం గడ్డం నరేష్ గౌడ్. గౌడ సంఘం సభ్యులు పాల్గొని శాలువులతో సన్మానం చేశారు.

# గుడివాడలో పి.4 సిస్టమ్ పై.... అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే

అందరం కలిసి గుడివాడను అభివృద్ధి పథంలో నిలుపుదాం:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడలో పి.4 సిస్టమ్ పై.... అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో పి.4 యాక్షన్ ప్లాన్ ప్రారంభం.. రాష్ట్ర ముఖచిత్రంలో గుడివాడను ప్రత్యేక స్థానంలో నిలుపుతా:ఎమ్మెల్యే రాము రాష్ట్రాన్ని దిక్సూచి అయిన సీఎం చంద్రబాబు....గొప్ప ఆశయంతో పి.4 తీసుకొచ్చారు గుడివాడ అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామని... రాష్ట్ర ముఖచిత్రంలో గుడివాడకు ప్రత్యేక స్థానంలో నిలిపేలా కష్టపడతానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పిపబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్ (P4), ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్-బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష నిర్వహించారు. గుడివాడ పరిపాలక సంఘ కౌన్సిల్ హాల్లో ఆర్డిఓ బాలసుబ్రమణ్యంతో కలిసి అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం సమావేశం అయ్యారు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకోవడం సహా సాయం చేయడం ద్వారా పేదరిక నిర్మూలనే ఈ పథకం లక్ష్యమని ఆ దిశగా మనందరం ముందుకు సాగుదామని అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో P-4 యాక్షన్ ప్లాన్ ను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. P4



విధానం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ఉన్న సమాచారం, హౌస్‌హోల్డ్ సర్వే, గ్రామసభల ధ్రువీకరణ ద్వారా గుర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పి.4 పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన గుడ్లవల్లేరు మండలంలోనీ కూచికాయలపూడి గ్రామంలో ఇటీవల నిర్వహించిన సర్వే వివరాలను ఎమ్మెల్యే రాముకు అధికారులు వివరించారు. గ్రామంలోని 100 కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు మెగా సంస్థ ముందుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. గుర్తించిన కుటుంబాల ఆర్థిక బలోపేతానికి తీసుకోబోతున్న చర్యలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగాలు కల్పన, పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను గుర్తించాలని అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము సూచించారు. పి.4 సంక్షేమ ఫలాలు పేద కుటుంబాలకు అందించడంలో తాను అన్ని విధాలుగా సహకరిస్తానని అధికారులకు ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... రాష్ట్రానికి దిక్సూచి అయిన సీఎం చంద్రబాబు గొప్ప ఆశయంతో పి.4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. నేడు జరిగిన సమావేశంలో పి.4 యాక్షన్ ప్లాన్ రూపకల్పన చేశామని... అతి త్వరలో గుడివాడలో అమలు చేస్తామన్నారు. చంద్రబాబు విజన్ 2047 యాక్షన్ ప్లాన్ ప్రారంభమైందనీ.... ఆ దిశగా ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే రాము తెలియచేశారు. అందరి భాగస్వామ్యంతో గుడివాడ ప్రగతి సాధిస్తామని.... ముఖ్యంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గుడివాడ గురించి అందరూ గొప్పగా చెప్పుకునేలా నియోజకవర్గ ప్రగతి సాధిస్తానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో గుడివాడ అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాస్, తాసిల్దార్లు లోకరాజు, కిరణ్, గురుమూర్తి రెడ్డి, ఎంపీడీవోలు విష్ణు ప్రసాద్, ఎంపీడీవో సారథి, ఎంపీడీవో నాగ మల్లేశ్వరి, మున్సిపల్ ఎం.ఈ. ఏఎస్ఎన్ ప్రసాద్, డి.ఈలు వరప్రసాద్, సతీష్ చంద్ర ,గుడివాడ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నరసింహులు, నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంధకారంలోకి ఆరోగ్యవరం మెడికల్ సెంటర్

- రూ.90 లక్షలకు పైగా పేరుకుపోయిన కరెంటు బిల్లులు
- పలుమార్లు ట్రాన్స్ కో అధికారులు నోటీసులు జారీచేసిన స్పందించని మేనేజ్ మెంట్
- హెచ్ పి పరిధిలోని కనెక్షన్ కావడంతో సరఫరా కట్
- అంధకారంలోకి వెళ్లిన ఆరోగ్యవరం మెడికల్ సెంటర్.. అవస్థలు పడుతున్న రోగులు




అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె లో ఉండే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ అంధకారంలోకి వెళ్ళింది. టీబీ వ్యాధికి వైద్యం అందించిన ప్రాఖ్యత ఆసుపత్రికి గడ్డుకాలం మొదలైంది. కొత్త మేనేజ్మెంట్ వచ్చిన తర్వాత రోజు రోజుకు రోగుల సంఖ్య తగ్గిపోవడం, ఉన్న అరకొర రోగులకు సేవలందిస్తూ వస్తున్న మేనేజ్మెంట్ కి మదనపల్లె ట్రాన్స్ కో అధికారులు మంగళవారం షాక్ ఇచ్చారు. సుమారు రూ.90 లక్షలకు పైగా కరెంటు బిల్లులు ప్రభుత్వానికి బకాయి పడడంతో ట్రాన్స్ కో అధికారులు కరెంట్ సరఫరా నిలిపేశారు. కరెంట్ సరఫరా లేకుండా కట్ చేయడంతో ఆరోగ్యవరం మెడికల్ సెంటర్లో విద్యుత్ సరఫరా లేక అంధకారంలోకి వెళ్ళింది. రోగులకు సేవలు నిలచి పోయాయి. ఈ విషయమై ట్రాన్స్ కో ఏఈ రమేష్ ను వివరణ కోరగా. కరోన సమయం నుంచి ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ మేనేజ్ మెంట్ కరెంటు బిల్లులు చెల్లించకపోవడంతో రూ.90 లక్షలకు పైగా గవర్నమెంట్ కు బకాయి పడినట్లు చెప్పారు. బిల్లులు చెల్లించాలని పలుమార్లు నోటీసులు జారీ విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయడం జరిగిందని ఏఈ రమేష్ తెలిపారు.

## కుప్పం నియోజకవర్గంలో దారుణం మహిళను చెట్టుకు తాళ్లతో కట్టేసి అవమానించిన వైనం

- కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో వెలుగుచూసిన దారుణం
- అప్పు తీర్చలేదని చెట్టు కట్టేసి మహిళను చిత్రహింసలు



నారాయణపురం గ్రామానికి చెందిన శిరీష వయస్సు (25) భర్త తిమ్మరాయప్ప అదే గ్రామానికి చెందిన మునికన్నప్ప వద్ద 3 సంవత్సరాల క్రితం 80,000 వేలు రూపాయలు అప్పు తీసుకున్నారు. అప్పు తీర్చలేక భార్య శిరీష (25) బిడ్డలను గ్రామం లోనే వదిలి వెళ్ళిపోయిన భర్త తిమ్మరాయప్ప. కూలీ పనులు చేసుకుంటూ పిల్లలు పోషించుకుంటూ అప్పులు తీరుస్తున్న శిరీష. సకాలంలో చెల్లించలేదని రోడ్డుపై వెళు ుండగా అప్పు తీర్చలేదని అసభ్యకరమైన పదజాలంతో దూషించి తన అప్పుడబ్బులు ఇవ్వకపోతే చంపిస్తామని బెదిరింపులు. అంతేకాకుండా ఈడ్చుకొంటూ వెళ్ళి తాడుతో బలవంతంగా వేప చెట్టు కు శిరీష ను కట్టేసిన కొట్టిన మునికన్నప్ప అంతేకాకుండా సెల్ ఫోన్ లో చిత్రీకరిస్తున్న స్థానికులపై భౌతిక దాడిచేసాడు. స్థానికులు కుప్పం పోలీసులకు సమాచారు. టిడిపి కార్యకర్త మునికన్నప్పపై BNS 341/323/324/506/34/ IPC సెక్షన్ల కింద కేసు నమోదు చేసి మునికన్నప్ప ను పాలసీసులు అదుపులో కి తీసుకున్నారు. ఈ సంఘటన పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు అరా తీసి దాడి చేసిన వారిని పై కఠినంగా చట్ట పరమైన చర్యలు తీసుకోమన్నారు.

## పాడి రైతులుకు పశువుల దానాను పంపిణీ చేసిన యనుమల మదన్మోహన్.




పాడి పశువుల రైతులకు 50% సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తున్న పశువుల దానా ను పాడి పశువు రైతులు సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జి యనమల మదనమోహన్ పేర్కొన్నారు. సోమవారం దిన్నేపాడు గ్రామంలోపశువుల దానాను దిన్నే పాడు గ్రామ పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రభుత్వం 50% సబ్సిడీతో పాడి రైతులకు దానా అందించిందని పాడి రైతులు పశువుల దానాను సద్వినియోగం చేసుకోవాలన్నారు మండల వ్యాప్తంగా 50 టన్నులు దాన మంజూరు అయిందని పశువులు ఉన్న రైతులు దానా ను ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంటుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లె లక్ష్మి ప్రసాద్ రెడ్డి దృష్టికి వెళ్లి పాడి పరిశ్రమ రైతులుకు ఉన్న సమస్యలు పై చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు చేస్తామని తెలిపారు. ఇప్పటికే మండలంలో అనేక గోకులం షెడ్లును కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి పశుసంవర్ధక శాఖ ఏ డి ఏ హెచ్ ఎస్ ఎస్ బెనర్జీ మరియు పశు వైద్యాధికారి మహేష్ , రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, జయ రాములు, ధర్మరాజు,సంజీవ రాజు,ఓబులేసు, పీరయ్య, నాగేంద్ర రాజు , సి ఎల్ రాజు,పాడి రైతులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన చందు





పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 25వ వార్డుకు చెందిన తెలుగుదేశం కార్యకర్త షేక్. సైద్ జాన్ కి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన కారణంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్నారు. అక్కడ నుంచి ఫండ్ రావటం జరిగింది. ఆ ఫండ్ ను మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి చేతుల మీదుగా వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 1,60,046.00 /- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా సిఎం నారా చంద్రబాబు నాయుడు కి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనంద రెడ్డి కి 25 వ వార్డు ఇంచార్జి దొడ్డా.చందు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆరోగ్యాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యం .

- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి.



ఆరోగ్యాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని 33 మంది లబ్ధిదారులకు రూ. 24.37 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంతో పాటు వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ నగదు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుగుమందు తాకి మహిళా ఆత్మహత్య

- మహిళ మృతికి కుటుంబ కలహాలే కారణమంటున్న పోలీసులు



కుటుంబ కలహాలతో పురుగు మందు తాగి మహిళ ఆత్మ హత్య చేసుకుంది. తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి మృతుని కుటుంబీకులు, పోలీసుల కథనం.అన్నమయ్య జిల్లా, మదనపల్లె నియోజకవర్గం, రామసముద్రం మండలం, కాప్పల్లికి చెందిన సంతోష్ భార్య కె.అహల్య(27) మంగళవారం కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురైంది. టమాటా చెట్లకు కొట్టడానికి తెచ్చి ఇంట్లో ఉంచిన పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే ఆమెను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు దర్యాప్తులో ఉంది.

## నిరుపేదలకు ఆరోగ్య సంజీవని సిఎం రిలీఫ్ ఫండ్ పథకం

- సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 24.37 లక్షల చెక్కులను అందజేసిన జేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మనందరెడ్డి





నిరుపేదలకు ఆరోగ్య సంజీవని సీఎం రిలీఫ్ ఫండ్ పథకం అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మనందరెడ్డి అన్నారు. మంగళవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 33 మంది లబ్ధిదారులకు 24.37 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. వీటికి సంబంధించిన చెక్ లను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలను ఆదుకోవడంతో పాటు వైద్య ఖర్చులకు సిఎం రిలీఫ్ ఫండ్ నగదు అండగా నిలుస్తుందని అయన అన్నారు. ఈ సందర్భంగా కారంపూడి మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కూడా సిఎం ఆర్ ఎఫ్ కింద మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణంలోని మాజీ టీడీపీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ , కారంపూడి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎస్పీఆర్ కృష్ణ మరియు వివిధ మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## యర్రబాలెం లో దోమల మందు స్ప్రే చేసిన హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో మంగళవారం హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఇంటింటికి తిరిగి దోమల మందు ఐఆర్ ఎస్ స్ప్రే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ, నలబోతుల రవి, విఆర్ఎ కోటయ్య మరియు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఎన్.నాగేశ్వరావు(సూపర్ వైజర్), ఎఎన్ ఎం ఎల్. కోటేశ్వరమ్మ, ఆశా కార్యకర్త యం.అంజలి పాల్గొన్నారు.

## డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎమ్మార్వోలు ...



రాయచోటి పట్టణం స్థానిక మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో రామాపురం ఎమ్మార్వో వెంకటేష్, లక్కిరెడ్డిపల్లి ఎమ్మార్వో క్రాంతి కుమార్ లు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం ఇచ్చి ఆయనతో భేటీ అయ్యారు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్య రాకుండా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు మండలాల్లో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని వాటిపైన దృష్టి సారించాలని వారికి తెలియజేశాడు




# కర్నాటకలో థగ్ లైఫ్ విడుదలకు లైన్ క్లీయర్

## అడ్డుకోవడం సరికాదంటూ సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,జూన్17(ఆర్ఎన్ఎ): 'థగ్ లైఫ్' చిత్ర బృందానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. కమల్‌హాసన్ నటించిన ఈ సినిమా కర్ణాటకలోనూ విడుదల చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ఈ సినిమాను కర్ణాటకలో నిషేధించిన సంగతి తెలిసిందే. దీనిపై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ మేరకు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల వల్ల ఆ సినిమాను నిలిపివేయాలంటూ బెదిరించిన సంఘాలను సుప్రీం హెచ్చరించింది. అలాంటి బెదిరింపులు చట్టబద్ధం కాదన్న అత్యున్నత న్యాయస్థానం.. థియేటర్‌లలో ఏది ప్రదర్శించాలో నిర్ణయించే అధికారం ఆ సంఘాలకు లేదని స్పష్టంచేసింది. ఎవరైనా ఒక ప్రకటన చేసినప్పుడు దాన్ని మరో కామెంట్‌తో ప్రతిఘటించే స్వేచ్ఛ ఉంది కానీ.. థియేటర్‌లు తగలబెడతామని బెదిరించే అధికారం ఎవరికీ ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కర్ణాటక ప్రజలు కమల్‌హాసన్‌తో విభేదించే స్వేచ్ఛను కలిగిఉన్నారని.. అదే సమయంలో ప్రాథమిక హక్కులను కూడా కాపాడాలని కోర్టు పేర్కొంది. ఒక సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత దాన్ని విడుదల చేయాల్సిందేనని సుప్రీం ఆదేశించింది. దాన్ని చూడాలా, వద్దా అనే అధికారం పూర్తిగా ప్రజలకు ఉంటుందని.. బెదిరింపుల ఆధారంగా సినిమాను ఆపకూడదని స్పష్టంచేసింది.చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు నుంచి తనకు బదిలీ చేసుకున్న సుప్రీంకోర్టు.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందనను తెలియ జేయాలని ఆదేశించింది. ఈ విషయంలో నటుడు క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.




# కుబేరతో అలరించనున్న ధనుష్..రష్మిక





ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు నటుడు ధనుష్. సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి హాలీవుడ్ హీరోల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'కుబేర' జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మ్యాష్‌అప్ వీడియోను ప్రదర్శించారు. అది చూసిన అభిమానులు గూస్‌బంప్స్ వచ్చేలా ఉందంటూ అభిప్రాయపడుతున్నారు. తాను హాలీవుడ్ సినిమాలో నటిస్తానని చెబితే ప్రజలు నవ్వేవారని ధనుష్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇకపోతే ఇదే సినిమాలో రష్మిక నటించారు. నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు రష్మిక. 'కుబేర'తో జూన్ 20 నుంచి సందడి చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మ్యాష్‌అప్ వీడియో ప్రస్తుతం అందరినీ ఆకట్టు కుంటోంది. ఇందులో ఆమెపై ఇండస్ట్రీలో అగ్ర హీరోలు ప్రశంసలు కురిపించడం చూపించారు.. అలాగే తాను కెరీర్ ప్రారంభంలో ఓ ఆడిషన్ ఇస్తే రిజెక్ట్ చేశారంటూ రష్మిక ఓ ఇంటర్వ్యూలో పంచుకున్న వీడియోను ప్లే చేశారు.

# సుదీర్ఘ పని సమయంపై చర్చ: పది గంటలు పనిచేయటం అసాధ్యమేమీ కాదుజెనీలియా



సినిమా ఇండస్ట్రీలో సుదీర్ఘ పనిగంటలు.. వృత్తి, వ్యక్తిగత జీవితాల మధ్య సమన్వయంపై నటి జెనీలియా స్పందించారు. రోజుకు 10 గంటలు పనిచేయటం కాస్త కష్టమే కానీ, అసాధ్యమైతే కాదన్నారు. ఆమిర్‌ఖాన్‌తో కలిసి ఆమె నటించిన తాజా చిత్రం 'సితారే జమీన్ పర్'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పని గంటలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు."ఎక్కువ సమయం పనిచేయటం ఎవరికైనా కష్టమే. కానీ, అసాధ్యమైతే కాదు. నేను రోజుకు 10 గంటలు పనిచేస్తా. కొన్నిసార్లు 'మరి కాసేపు ఉండగలరా' అని దర్శకుడు అడుగుతారు. అలాంటప్పుడు 12 గంటల పాటు పనిచేయాల్సి వస్తుంది. అది సరైనదేనని నా అభిప్రాయం. అయితే, అందుకు తగిన విధంగా మనం సర్దుబాటు చేసుకోవాలి. ఒకట్రెండు రోజులు సమయానికి మించి పనిచేయాల్సి రావచ్చు. అక్కడ మన అవసరం ఉందని అర్థం చేసుకుని ఆ పనిని పూర్తి చేయాలి" అని జెనీలియా అభిప్రాయపడ్డారు.ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'స్పిరిట్'. ఈ మూవీలో కథానాయికగా దీపిక పదుకొణెను సంప్రదించారని బాలీవుడ్ టాక్. అయితే, పని గంటల విషయంలో ఆమె షరతులు పెట్టడంతో సందీప్ ఆమె స్థానంలో త్రిప్తి డ్రిమీని ఎంపిక చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే సందీప్ చేసిన పోస్ట్ సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అయింది. దీనిపై దీపిక కూడా స్పందించలేదు. మణిరత్నం, అజయ్ దేవ్‌గణ్, నేహా ధూపియా తదితర నటులు మాత్రం దీపిక నిర్ణయానికి మద్దతుగా తమ గళాన్ని వినిపించారు. ఇప్పుడు జెనీలియా సుదీర్ఘ పని గంటలకు తన ఓటు వేశారు.

# విజయ్‌సేతుపతి, పూరి సినిమా టీమ్‌లో చేరిన సంయుక్త



విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో నటి సంయుక్త జాయిన్ అయినట్లు తెలుపుతూ టీమ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఆమె నడకలో హుందాతనం.. కళ్లల్లో ఆగ్రహం.. అంటూ సంయుక్తకు స్వాగతం పలుకుతూ ఆమెతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఇందులో ఆమె పాత్ర కీలకంగా ఉండనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమాలో సీనియర్ నటి టబు భాగమైన విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు మొన్నటివరకూ వార్తలు వచ్చాయి. తాజాగా 'భిక్షాందేహి' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.దర్శకుడిగా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు పూరి జగన్నాథ్. ఆయన గత చిత్రాలు 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక సంయుక్త వరుస ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శీను దర్శకత్వంలో రానున్న 'అఖండ 2'లోనూ ఆమె భాగమయ్యారు. ఇటీవలే చిత్రబృందం ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. ఇందులోనూ ఆమెది నటనకు ప్రాధాన్యమున్న పాత్రని తెలుస్తోంది.

# ఢీ సీక్వెల్‌కు నేను రేఢీ అంటున్న మంచు విష్ణు

తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మంచు విష్ణు. జూన్ 27న ఈ సినిమా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు తన హిట్ సినిమా 'ఢీ' సీక్వెల్ గురించి మాట్లాడారు. 'ఢీ' సినిమా సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'ఆ సినిమా దర్శకుడు, నేను కలిసి సీక్వెల్ కోసం ప్రయత్నిస్తున్నాం. నేను ఆ చిత్రాన్ని ఎంతో ప్రేమతో చేశాను. ఏదో ఒకరోజు దర్శకుడు దాని సీక్వెల్ స్క్రిప్ట్‌తో నన్ను కలవాలని కోరుకుంటున్నాను. అదంతా రచయిత చేతుల్లోనే ఉంటుంది. స్క్రిప్ట్ సిద్ధమైన మరుసటి రోజే దాని షూటింగ్‌ను ప్రారంభిస్తాను' అని మంచు విష్ణు తెలిపారు.శ్రీను వైట్ల దర్శకత్వంలో విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'ఢీ'. శ్రీహరి, జయప్రకాశ్‌రెడ్డి, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. 2007లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌లో ఒకటిగా నిలిచింది. అలాగే తన మనసులో ఉన్న మరో కథను కూడా బయటపెట్టారు. ప్రస్తుతం తాను 'కన్నప్ప' ప్రచారంలో బిజీగా ఉన్నట్లు చెప్పిన విష్ణు.. వేరే సినిమాలు ప్లాన్ చేయడం లేదని వెల్లడించారు. అయితే, 1947




నేపథ్యంలో సాగే పీరియాడిక్ సినిమా చేయాలని తనకు ఎప్పటినుంచో ఆలోచన ఉందన్నారు. ఆ ఆలోచనను నిజం చేయడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. గతేడాది విడుదలై హిట్‌ను సొంతం చేసుకున్న ఫహద్ ఫాజిల్ 'ఆవేశం' సినిమా తెలుగు రీమేక్ చేయాలని అనుకున్నట్లు మంచు విష్ణు చెప్పారు. అయితే, అప్పటికే ఆ సినిమా రైట్స్ మరొకరు సొంతం చేసుకున్నారని అన్నారు.

# రెట్రో సీరిస్ వర్షన్ విడుదలకు యోచన

తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన సూపర్ హిట్ చిత్రం రెట్రో. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. 65 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మించారు. మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తెలుగులో మిశ్రమ స్పందనలను అందుకోగా.. తమిళంలో మాత్రం సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు.నాలుగు నెలల్లో 'రెట్రో' సిరీస్ వెర్షన్ విడుదల చేయాలని తాను ఆలోచిస్తున్నట్లు సుబ్బరాజు ప్రకటించారు. ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌లో కేవలం తొలగించిన సన్నివేశాలు మాత్రమే కాకుండా, అనేక భావోద్వేగపూరిత సన్నివేశాలు మరింత వివరంగా ఉండేలా ప్లాన్ వేస్తున్నానని ఆయన తెలిపారు. అయితే, ఈ విషయంలో నెట్‌ఫ్లిక్స్ సుముఖంగా లేదని, అందుకే వారితో చర్చలు జరుపుతున్నానని సుబ్బరాజు పేర్కొన్నారు. 'రెట్రో'ను కొన్ని ఎపిసోడ్‌లుగా తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని, ఒక్కో ఎపిసోడ్ సుమారు 40 నిమిషాలు ఉండేలా చూస్తున్నానని చెప్పారు. హాస్యం, ప్రేమ, యాక్షన్ వంటి అంశాలను ఒక్కో ఎపిసోడ్‌లో హైలైట్ చేయాలనేది తన ఆలోచన అని సుబ్బరాజు వెల్లడించారు.